| Article Date | Headline / Summary | Publication |
| --- | --- | --- |
| 23 Feb 2026 | Cyber insurance is the antidote to online frauds | Andhra Prabha |

# ఆన్‌లైన్ మోసాలకు విరుగుడు 'సైబర్ ఇన్సూరెన్స్'




**ముంబై :** డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్నాయి. అదే సమయంలో సైబర్ రిస్క్‌లు పెరుగుతున్నాయి. నకిలీ షాపింగ్ వెబ్‌సైట్స్, బ్యాంకింగ్ మోసాలు పెరుగుతున్నాయి. సైబర్ దాడులు, మోసాల నేపథ్యంలో సైబర్ ఇన్సూరెన్స్ ఒక ఆర్థిక భద్రతా కవచంగా ప్ర చారంలోకి వచ్చింది. సైబర్ ఇన్సూరెన్స్ పెద్ద సంస్థలకు మాత్రమే ఉద్దేశించిందికాదని, వ్యక్తులు, కుటుంబాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఎలా ఉపయోగిస్తారన్న దానిపై రూ పొందించారని బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ అమర్‌నాథ్ సక్సేనా తెలిపారు. ఒక వ్యక్తి తెలియకుండా నకిలీ వెబ్‌సైట్‌లో కార్డ్ వివ రాలను నమోదు చేసిన సమ యంలో, మోసపూరిత చెల్లింపు లింక్‌ను క్లిక్ చేస్తే అనధి కారిక పాలసీ నిబం ధనలు, షరతులు,కవరేజ్‌కు లోబడి ఒకసైబర్ ఇన్సూ రెన్స్ పాలసీ నిబంధనల, షరతులు, కవరేజ్‌కు లోబడి ఒక సైబర్ ఇన్సూరెన్స్ పాలసీ జరిగిన ఆర్థిక నష్టాన్ని కవర్ చేస్తుందని తెలిపారు.

వ్యక్తిగత సైబర్ ఇన్సూరెన్స్ పాలసీలు సాధారణంగా ఫిషింగ్ దాడులు, గుర్తింపు దొంగతనం, అనధికారిక ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్లు, ఆన్‌లైన్ షా పింగ్ మోసం, కార్డులు, యూపీఏ అకౌంట్ల అనధి కారిక ఉపయోగం నుంచి ఉత్పన్నమయ్యే నష్టాల నుంచి రక్షిస్తాయి. కొన్ని పాలసీలు సైబర్ దోపిడీలను కూడా కవరేజీ అందించవచ్చు. ఇక్కడ మోసగాళ్లు డిజిటల్ డేటా లేదా సిస్టమ్‌కు యాక్సెస్ పొందిన తరువాత డబ్బు డిమాండ్ చేస్తారు. ఆర్థిక రీయిం బర్స్‌మెంట్‌కు మించి కొన్ని పాలసీలు విలువ ఆధారిత మద్దతు సేవలను అందిస్తాయి. వీటిలో సైబర్ సంఘటనలను సహాయం, చట్టపరమైన మార్గదర్శకత్వానికి యాక్సెస్, కొన్ని సందర్భాల్లో సైబర్ మోసం సంఘటన తరువాత ఒత్తిడిని ఎదుర్కొంటున్న బాధితులకు ప్రాథమిక కౌన్సిలింగ్ మద్దతు ఇస్తాయి.

ఉద్దేశపూర్వకంగా తీవ్ర నిర్లక్ష చర్యల వల్ల జరిగే నష్టాలను సైబర్ ఇన్సూరెన్స్ కవర్ చేయదు. తెలియని కాలర్స్‌తో ఓటీపీలు, పిన్ నెంబర్లను షేర్ చేయడం, బ్యాంక్‌లు, చెల్లింపు ప్లాట్‌ఫామ్‌ల నుంచి స్పష్టమైన హెచ్చరికలు ఉన్నప్పటికీ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయడం, అనుమానాస్పద, ధృవీకరరించని వెబ్‌సైట్ల విషయంలో తెలిసి లావాదేవీలు జరపడం వల్లక్లెయిమ్‌ను తిరస్కరించే అవకాశం ఉంది. నిర్లక్ష్యం మూలంగా జరిగే నష్టాలను పాలసీ కవర్ చేయదు. వాస్తవ మోసాలను మాత్రమే కవర్ చేస్తుంది. సైబర్ ఇన్సూర్స్ మొత్తం 10 వేల నుంచి కోటి రూపాయల వరకు ఉండ వచ్చు. ప్రీమియం ఇందుకు అనుగుణంగానే ఉంటుంది. సైబర్ ఇన్సూరెన్స్‌ను కొనుగోలు చేయడం సులభం. ఆయా సంస్థల ఆధీకృత ఏజెంట్లు, వెబ్‌సైట్లు, ఆయా సంస్థల యాప్‌ల ద్వారా వీటిని కొనుగోలు చేయవచ్చు.

క్రమం తప్పకుండా డిజిటల్ చెల్లింపులు చేస్తున్న ఎవరైనా సైబర్ ఇన్సూరెన్స్‌ను కొనుగోలు చేయవచ్చు. యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్, కార్డులు, ఇ-కామర్స్ యాప్‌లు, డిజిటల్ వాలెట్లు వాడే వారు తీసుకోవచ్చు. సైబర్ మోసానికి గురైన వెంటనే బ్యాంక్‌కు, కార్డు జారీ చేసిన సంస్థకు సమాచారం ఇచ్చి బ్లాక్ చేయించాలి. స్థానిక పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలి. ఆన్‌లైన్‌లో లావా దేవీలు నిర్వహించేవారు తగిన జాగ్రత్తలు తీసు కోవ డంతో సైబర్ మోసాల నుంచి రక్షణ పొందవచ్చన్నారు.